సాక్షి 24|7
కర్ణాటక
బుధవారం 18-4-2018

# మహిళలు వ్యక్తిగత శుభ్రత పాటించాలి



కార్యక్రమంలో మాట్లాడుతున్న అతిథులు

బళ్లారి రూరల్ : మహిళలు వ్యక్తిగత శుభ్రతను పాటించాలని బళ్లారి ఎఫ్‌పీఏఐ ప్రముఖురాలు విజయలక్ష్మి తెలిపారు. ఏసీసీ సిమెంట్ వర్క్స్, ఫోరం ఫర్ రూరల్ డెవలప్‌మెంట్, ఎఫ్‌పీఏఐల సంయుక్తాధ్వర్యంలో మంగళవారం కుడతినిలో ఏర్పాటు చేసిన మహిళా ఆరోగ్య శిబిరంలో ఆమె ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడారు. మహిళలకు సంక్రమించే గుప్తరోగాలకు వెంటనే చికిత్సలు పొందాలన్నారు. లేని పక్షంలో ఆ వ్యాధులు కేన్సర్‌కు దారి తీసే ప్రమాదం ఉందని తెలిపారు. ఈ సందర్భంగా ఏసీసీ సిమెంట్స్ సీఆర్ఎస్ మేనేజర్ రామాంజినేయులు మాట్లాడుతూ పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలన్నారు. మహిళలు లేని ఇల్లు ఇల్లే కాదన్న విషయం తెలుసుకోవాలన్నారు. మహిళలు తమ ఆరోగ్యం పట్ల జాగ్రత్తలు వహించాలన్నారు. ఈ శిబిరంలో 125 మందికి ఆరోగ్య పరీక్షలు నిర్వహించారు. కార్యక్రమంలో ఫోర్డ్ సంస్థ ప్రముఖులు లక్ష్మీనారాయణ, ఆరతి, వెంకటేశులు, కుడతిని మహిళా సంఘాల ప్రముఖులు పాల్గొన్నారు.